ఓటు వేయడం మన బాధ్యత



ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయిస్తున్న నోడల్ అధికారి

స్వీప్ నోడల్ అధికారి శరత్‌చంద్ర

మణికొండ: అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో నివసిస్తూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రతి ఎన్నికల్లో ఓటు వేయడం బాధ్యతగా భావించాలని ఎన్నికల స్వీప్ నోడల్ ఎన్నికల అధికారి, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ, అలకాపూర్ టౌన్‌షిప్, ఎంజీ పార్కులో ఆయన ఓటరు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొని ఉత్తమ నాయకులను ఎన్నుకుని మన రాష్ట్రాన్ని, దేశాన్ని, ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో మన దేశంలో ఎన్నికల వ్యవస్థ కొనసాగుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగాన్ని పాటించే ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుత ఎంపీ ఎన్నికల సమయంలో వరుస సెలవులు ఉన్నాయని, సెలవుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వి.ఆంజనేయులు, కాలనీల ప్రతినిధులు వంశీ, ప్రవీణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



పాల్గొన్న మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు నరేష్ తదితరులు

బండ్లగూడ: రక్తదానం ప్రాణదానంతో సమానం అని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బి.మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంతారం నరేష్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ జన్మదినం సందర్భంగా తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆపదలో ఉన్న వారిని కాపాడేందుకు మనం చేసే రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యువత ముందుకు వచ్చి ప్రతి 4–6 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే ఎంతో మంచిదన్నారు. కొత్త రక్తం ఉత్పత్తి అయితే మరింత ఉత్సాహంగా మారుతారన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డి.శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్లు లతసురేష్‌గౌడ్, కె.పద్మావతిపాపయ్య యాదవ్, బి.సాగర్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు రజాక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు పాపయ్యయాదవ్, నదీమ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బీజేపీ విజయానికి కృషి చేయాలి



లాలా లజపతిరాయ్ కాలనీలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

అత్తాపూర్: ప్రతి ఒక్కరూ కష్టపడి బీజేపీ విజయానికి కృషి చేయాలని ఆ పార్టీ ఇన్‌ఛార్జి రాచూరి రాజశేఖర్ అన్నారు. ఆదివారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని లాలా లజపతిరాయ్ శక్తి కేంద్రం, సాయినగర్, మారుతీనగర్, బస్తీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. గల్లీలో ఎవరు ఉన్నా.. ఢిల్లీలో మాత్రం మోదీ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య, డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, వెంకటేష్, విజయ్ కుమార్, జగన్, సిద్దేశ్వర్, రాజు, వెంకటరెడ్డి, ముఖేష్, శశికాంత్, శర్మ, ఉమ, సరిత తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మోదీని ప్రధానిని చేయాలి

మైలార్‌దేవ్‌పల్లి: భారతదేశాన్ని ప్రపంచ పటంలో ముందు వరుసలో ఉంచే శక్తి కేవలం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే ఉందని రాష్ట్ర ఓబీసీ సెల్ కార్యవర్గ సభ్యుడు అడికె రాజు అన్నారు. ఆదివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ గత పదేళ్ల చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి బీజేపీకి ఓటు వేసి మరోసారి మోదీని ప్రధానిని చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సంరెడ్డి ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

మణికొండ: గత దశాబ్ద కాలంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మన దేశం అన్ని రంగాల్లో ఘననీయమైన అభివృద్ధి సాధించిందని, దానిని కొనసాగించడానికి బీజేపీకి ఓటు వేసి మోదీని మరోసారి ప్రధానిగా చేయాలని మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు సి.బీరప్ప అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో మణికొండ చిత్రపురిలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్లు ఎల్. వందన నగేష్, నాయకులు లక్ష్మీరాములు, ఎం. రాఘవరెడ్డి, శంకర్‌సింగ్, ఇందిర, అనితాదేవి, ఆనంద్‌రావు, నర్సింగ్‌రావు, రాజేష్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మణికొండ చిత్రపురిలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఘనంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జన్మదిన వేడుకలు

మైలార్‌దేవ్‌పల్లి: ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జన్మదిన వేడుకలను స్థానిక నేతలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం దుర్గానగర్‌లోని అమ్మవారి ఆలయంలో మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్‌దాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రకాష్‌గౌడ్ పేరున అర్చన చేయించి కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు కంచుకోటగా నిలిచిందని, దానిని ఎవరు బద్దలు కొట్టలేరని ప్రకాష్ అన్న యువసేన అధ్యక్షుడు టి. రాముగౌడ్ అన్నారు. కార్యక్రమంలో గుమ్మడి కుమార్ , రఘుయాదవ్, డి.రమేష్, రాజేష్ యాదవ్, కె.యాదగిరి, ఎం. వెంకటేష్ ,లక్ష్మీరాజ్, బ్రమ్మ, భూదేవి, రాజుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి సంబురాలు చేసుకుంటున్న తలారి మల్లేష్ తదితరులు

మణికొండలో...

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధన్‌రాజ్‌ల ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కౌన్సిలర్లు బి.కావ్య శ్రీరాములు, పి.శైలజ, బషీర్, లక్ష్మీశ్రీ, సరో జిని, జి.నరేందర్, మల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు



ఎర్రకుంట కాదు యమపురి కుంట..!

- చుట్టూ పూర్తిస్థాయిలో కానరాని ఫెన్సింగ్
- చెరువులో పడి ఆరునెలల్లోనే ముగ్గురి మృత్యువాత
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు



చెరువుకు కంచె లేకుండా ఉన్న ప్రదేశం

మైలార్‌దేవ్‌పల్లి: ఎర్రకుంట మందుబాబులకు యమకుంటగా మారుతోంది. గత ఆరు నెలల్లోనే ముగ్గురు మందుబాబులు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. చెరువు చుట్టూ పూర్తిస్థాయిలో కంచె ఏర్పాటు చేయకపోవడంతో మద్యం మత్తులో అందులోకి వెళ్లి ప్రమాదవశాత్తు పడి చనిపోతున్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్‌కాలనీ నుంచి శ్రీరామ్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న ఎర్రకుంట కొన్నేళ్లుగా మురుగునీరుతో ఉంటుంది. మధుబన్ కాలనీ, పద్మశాలీపురం, టీఎన్జీవోస్ కాలనీ, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్‌కాలనీ నుంచి వస్తున్న మురుగు, వర్షపు నీరు ఇదే కుంటలోకి చేరి నిల్వ ఉంటోంది. దీంతో చెరువు నుంచి వస్తున్న దుర్వాసనతో ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రెండేళ్ల క్రితం ఓ మద్యం షాపును చెరువు పక్కనే ఏర్పాటు చేశారు. ఆరు నెలల కిత్రం అక్కడ మద్యం తాగిన ఒకరు మూత్ర విసర్జనకు చెరువు వరకు వెళ్లి తూలుతూ అందులో పడి చనిపోయాడు. రెండు రోజుల క్రితం మరో ఓ గుర్తు తెలియని వ్యక్తి కూడా మద్యం మత్తులో అందులో పడి మృతి చెందాడు. అందులోకి మందుబాబులు వెళ్లకుండా వైన్ షాపు యజమాన్యం ముళ్ల కంచె, కానీ కట్టెలను అడ్డుగా పెడితే వెళ్లకుండా ఉంటారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ సర్కిల్ అధికారులు చెరువులోకి వెళ్లకుండా పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గతంలో కొంతమేర తొలగించిన ఫెన్సింగ్..

గతంలోనే ఎర్రకుంట చుట్టూ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఫెన్సింగ్ వేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. పనులు మొదలు పెట్టి కొంతమేర ఇనుప చువ్వలతో ఫెన్సింగ్ వేశారు. అయితే శ్రీరామ్ కాలనీ నుంచి ప్రధాన రహదారి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ వేసేందుకు కొంత భాగం ఫెన్సింగ్ తీసివేశారు. మందుబాబులు మూత్ర విసర్జనకు అందులో నుంచి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి దుర్మరణం పాలవుతున్నారు.

ఎర్ర కుంటలో పేరుకుపోతున్న చెత్త

ఎర్రకుంటలో నిత్యం చెత్త పోరుకుపోతోంది. జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్, సరూర్‌మండల్ ప్రాంతంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ బార్డర్‌లో ఎర్రకుంట ఉంటుంది. అయితే ఇరువురు సిబ్బంది చెత్త తీయడంలో తికమక పడుతుంటారు. ఇది మా పరిధిలోకి రాదని ఇద్దరూ అనుకుంటుండడంతో చెత్త పేరుకుపోయి కుంటలో నిండిపోతోంది. దీంతో మురుగు నీరు నిలిచి దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

ఎర్రకుంట చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలి..



ఎర్రకుంట చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలి. అలాగే వైన్ షాపు యాజమాన్యం వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసి మద్యం తాగిన వారు కుంటలోకి రాకుండా చూడాలి. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీ వారు కుంటలో మురుగు నీరు నిల్వ ఉండకుండా పైపులైన్ వేసి బయటకు పంపించేలా చూడాలి.

– మునగపాటి వెంకటేష్, స్థానికుడు

ప్రమాదాలు జరగకుండా ఫెన్సింగ్ వేయిస్తాం

ఎర్రకుంట చెరువు చుట్టూ గతంలో ఫెన్సింగ్ ఉండేది. అయితే అది ధ్వంసమయ్యింది. ప్రస్తుతం డ్రైనేజీ పైపులైన్ వేయిస్తున్నాం. అలాగే ఎర్రకుంటలోకి వెళ్లకుండా చుట్టూ ఇనుప ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూస్తాం.

– విశ్వ, ఇరిగేషన్ ఏఈ

నార్సింగిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



మణికొండ: బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జి.వెంకటేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ, పార్టీ సమన్వయకర్త తలారి మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.నర్సింహులు మాట్లాడుతూ, జీవితాంతం ప్రజా జీవితంలో ఉండి జిల్లా ప్రజలకు పలుమార్లు సేవలు చేసిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కన్నా ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

పిస్టల్ ఫైర్‌లో రాచకొండ ఇన్‌స్పెక్టర్‌కు కాంస్య పతకం

శంషాబాద్: చెక్ రిపబ్లిక్‌లోని ప్లైజెన్‌లో జరిగిన 52వ గ్రాండ్ ప్రిక్సన్ లిబరేషన్ ప్లైజెన్ 2024 జరిగిన క్రీడా పోటీల్లో రాచకొండ కమిషనరేట్‌లో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ అల్లూరి ప్రసన్నకుమార్ బృందం కాంస్య పతకాన్ని అందుకున్నారు. మే 1 నుంచి ఐదో తేదీ వరకు జరిగిన పోటీల్లో పాయింట్ 32 ఫైర్ పిస్టల్ పురుషుల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శనను కబర్చి కాంస్య పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను మిత్రులు, సహచర ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

శంషాబాద్‌లో...



శంషాబాద్‌లో వేడుకలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

శంషాబాద్: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పుట్టిన రోజు వేడుకలను పట్టణంలో బీఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.గణేష్ గుప్తా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డి.వెంకటేష్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్, వై.కుమార్, జహంగీర్‌ఖాన్, అజయ్ పాల్గొన్నారు.

శంషాబాద్ అభివృద్ధి చెందాలంటే రంజిత్‌రెడ్డి గెలవాలి

శంషాబాద్ కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి



శంషాబాద్‌లో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్‌రెడ్డి

శంషాబాద్: శంషాబాద్ మెట్రోతో పాటు ఇతర అభివృద్ధి పనులు జరగాలంటే ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోకుండా చేసిన తప్పిదాన్ని మరోసారి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత అంతా తాను చూసుకుంటానన్నారు. ఎంపీగా నియోజకవర్గ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేశానని కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి తెలిపారు. కార్నర్ మీటింగ్ సందర్భంగా పట్టణంలోని 15 వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అమృతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్ రాచమల్ల సిద్దేశ్వర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, డయిరీ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, నరేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పి. సంజయ్‌యాదవ్ పాల్గొన్నారు.

పోలింగ్‌రోజు వరకూ కష్టపడి పని చేయాలి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ విస్తృత స్థాయి బీజేపీ కార్యకర్తల సమావేశం ఉప్పర్‌పల్లిలోని పీఆర్ ఫంక్షన్ హాల్‌లో డివిజన్ అధ్యక్షుడు జి.బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ, రాబోయే వారం రోజులు చాలా ముఖ్యమని, పోలింగ్ రోజు మే 13వ తేదీ వరకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీజేపీకి ఓటు అభ్యర్థించాలని కోరారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 స్థానాలు గెల్చుకొని మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కాబోతున్నారని అన్నారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకుడు బొక్క బాల్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పి.మల్లేష్ యాదవ్, డి.సత్యనారాయణ, కోరని సదానందం, గౌతమి రెడ్డి, బాలకృష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు

రాజేంద్రనగర్: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరారు. రాజేంద్రనగర్ ప్రధాన కేంద్రం నుంచి బీజేపీకి చెందిన 200 మంది, ఉప్పర్‌పల్లి నుంచి బీఆర్ఎస్‌కు చెందిన 50 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ సమక్షంలో మాగని మహేశ్ ఆధ్వర్యంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొంతు రామ్మోహన్, రాజారెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జి కస్తూరి నరేందర్‌లు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పా ర్టీలో చేరిన వారిలో జగదీష్, సాయి కిరణ్, దీ పక్, రాజేశ్, మహేశ్, దయాకర్, మహేశ్, వే ణు, రామకృష్ణ, రాఘవేంద్ర, పవన్, మోహన్, అమరేశ్వర్, శివ, రాజేశ్, లోహిత్ తదితరులు ఉన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు కోరని బాల్‌రాజ్, రాజేంద్రనగర్ డివిజన్ కో–ఆర్డినేటర్ పలుగుచెరువు మహేశ్, లలిత్, జాన్‌పాల్, విష్ణుమూర్తి, సత్తయ్య, రాజేంద్రనగర్ గ్రామ విలేజ్ అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్, భరత్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, నారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం



హిమగిరి కాలనీలో ప్రచారం చేస్తున్న దప్పు నవీన్‌కుమార్ తదితరులు

బండ్లగూడ: అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏ బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా కార్పొరేషన్ పరిధిలో నా యకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి హిమగిరి కాలనీ తదితర ప్రాంతాల వరకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, నాయకులు సంగారెడ్డి, ఖాజా పాషా, అస్లాంబిన్ అబ్దుల్లా, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో...

అత్తాపూర్: కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. రంజిత్ రెడ్డికి మద్దతుగా అత్తాపూర్ పోచమ్మ బస్తీ, ఓల్డ్ విలేజ్ పోచమ్మ టెంపుల్ బస్తీ, హనుమాన్ నగర్,రతన్ నగర్, భరత్ నగర్ తదితర బస్తీల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, రవీందర్, సుధాకర్ రెడ్డి, మహేందర్, హరి, నాగరాజు, రమేష్, సురేష్ రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



మణికొండలో ప్రచారం నిర్వహిస్తున్న కిరణ్‌కుమార్

మణికొండ: అనాదిగా కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే ప్రజలకు అసవరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నందున చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, కోకాపేట కౌన్సిలర్ జి.శివారెడ్డి అన్నారు. ఆదివారం మణికొండ, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ప్రజల జీవితంలో ఎన్నో మార్పులు వస్తాయన్నారు. ఎంపీ ఎన్నికలు రావడంతో కొన్ని మధ్యలో నిలిచిపోయాయని, ఎన్నికలు పూర్తి కాగానే వాటిని అమలు చేస్తారన్నారు. కార్యక్రమాల్లో నాయకులు యాదగిరి, ఇందిర, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రాజేంద్రనగర్: ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని రాజేంద్రనగర్ బుద్వేల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోరని శ్యామ్ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం బుద్వేల్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు అంతా సమష్టి కృషితో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం పాటుపడాలన్నారు. పార్టీ నాయకులు పెండ్యాల శ్రీధర్, కోరని నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌ను ప్రధానిగా చూడాలని ఉంది..

అత్తాపూర్: రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బలంగా ఆకాంక్షిస్తున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంగళారం గోవర్ధన్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ అత్తాపూర్ సిక్ చావనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..అత్తాపూర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కనిపిస్తోందని అన్నారు. ఎంపీ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హర్మేందర్ సింగ్, మహేందర్ సింగ్, గురుమిత్ సింగ్, రవీందర్ గౌడ్, భాస్కర్, మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ సంజు రవీందర్, మధుబాయి, రమేష్, రమాదేవి, వీణ, రాణి, సుజాత, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీలో పాల్గొన్న సంస్థ సభ్యులు

మణికొండ: వేసవి ఉష్ణోగ్రతలతో ఇబ్బంది పడుతున్న బాటసారులకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో మణికొండలో వీఆర్‌ఫర్‌యూ స్వచ్ఛంద సంస్థ ఆదివారం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసింది. మణికొండ మున్సిపల్ కార్యాలయం సర్కిల్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ కె.లక్ష్మమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బాపూజీ, ప్రధాన కార్యదర్శి డి.సీ తారాందాస్, సభ్యులు సాంబశివరావు, నాగేంద్రరావు, రాంబాబు, కుమార్‌రావు, పీఎస్‌వీ కుమార్, ప్రదీప్, రామ సుబ్బయ్య, కేఎల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. కాగా, వందలాది మంది మజ్జిగ తాగి ఉపశమనం పొందారని వారు పేర్కొన్నారు.

రక్తమైసమ్మ గుడిలో చోరీకి యత్నం

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌కు పక్కనే ఉన్న రక్తమైసమ్మ ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున దొంగలు చోరీకి యత్నించారు. ఆలయం తలుపులు తెరిచి లోపలకు చొరబడ్డ గుర్తు తెలియని వ్యక్తులు విలువైన వస్తువుల కోసం వెతికారు. ఏమీ లభించకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఉదయం ఆలయానికి వచ్చి అర్చకుడు గుడిలో చోరీకి యత్నం జరిగిందని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. విలువైన వస్తువులు పోలేదని, సీసీ కెమెరాల ఆధారంగా దొంగలను పట్టుకునేందుకు యత్నిస్తున్నామని క్రైం సీఐ శ్రీనివాస్ తెలిపారు.